# సూర్య

ఆదివారం 18 ఫిబ్రవరి 2024 పేజీలు 8

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు


# కంటైనర్ టెర్మినల్ పై సోమిరెడ్డి అవాస్తవ ప్రచారం

**-రెండువేల కంటైనర్లతో వెజల్ పోర్టుకు వచ్చింది .. రాజకీయంగా లబ్ధి పొందేందుకే సోమిరెడ్డి కుట్ర**

**- మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి**



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)**కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్ పై టిడిపి నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అవాస్తవ ప్రచారం చేస్తూ తన రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నాలు చేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. నెల్లూరు నగరంలోని మంత్రి క్యాంప కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్ ను కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వ దృష్టికి కూడా తీసుకెళ్లామన్నారు. నిన్న వెజల్ వచ్చి కంటైనర్లను కూడా అన్ లోడ్ చేసిందన్నారు. కానీ సోమిరెడ్డి మాత్రం అఖిలపక్షం పేరుతో ఆందోళనలు చేశారన్నారు.గతంలో సెంబ్ కార్ప్ విద్యుత్ ప్లాంట్ లో ప్రజలతో కలిసి ఆందోళన చేశారని టిడిపి అధికారంలోకి రాగానే చంద్రబాబుతో ప్రారంభించారన్నారు. సోమిరెడ్డి తన స్వార్ధ ప్రయోజనాల కోసం.. అభివృద్ధిని అడ్డుకుంటున్నారన్నారు. పోర్టు యాజమాన్యంతో పాటు పరిశ్రమల ప్రతినిధులను బెదిరించి డబ్బులు వసూలు చేసేందుకు ఇవన్నీ చేస్తున్నారని ధ్వజమెత్తారు.
ఎన్నికల్లో పోటీకి సోమిరెడ్డి పనికిరారని భావించే చంద్రబాబు సర్వేపల్లి నియోజకవర్గం లో ఆనం రామనారాయణ రెడ్డి పేరు మీద వాయిస్ కాల్స్ తో సర్వే చేయిస్తున్నారన్నారు. ఆ సర్వే కి సంబంధించిన కాల్ నాకు కూడా వచ్చిందన్నారు.సైదాపురంలో అక్రమ మైనింగ్ లో వాటా ఉందని మంత్రి హోదాలో ఉన్నతన పై ఆరోపణలు చేశారని చివరకు 11 మందికి వాటాలు ఇవ్వాలని సోమిరెడ్డి ప్యాకేజీలు దండుకొని తర్వాత నోరు మెదపకుండా పోరాటాన్ని విరమించారన్నారు. సోమిరెడ్డిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఇకనైనా ఆయన ధోరణి మార్చుకోవాలని హితవు పలికారు.

## జీఎస్ఎల్వీ -ఎఫ్14 ప్రయోగం విజయవంతంపై

# ఇస్రోకు వి.పి.ఆర్ అభినందనలు



**నెల్లూరు,మేజర్న్యూస్:**భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) శనివారం చేపట్టిన ఉపగ్రహ ప్రయోగం విజయవంతం కావడంపై రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. శ్రీహరికోట లోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి జీఎస్ఎల్వీ – ఎఫ్14 ద్వారా ఇన్శాట్–3డీఎస్ ఉపగ్రహాన్ని నింగిలోకి ప్రవేశపెట్టడం దేశానికే గర్వకారణమన్నారు. వాతావరణ మార్పులపై ఈ ఉపగ్రహం పరిశోధించనుందని అన్నారు. ఈ ఘనత సాధించిన ఇస్రో శాస్త్రవేత్తలకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ ప్రయోగంతో ఇస్రో అంతరిక్ష రంగంలో తనకంటూ ప్రత్యేక స్థానం సాధించిందని చెప్పారు.

# చికెన్ ఆధారిత విక్రయాలు స్వచ్ఛందంగా ఆపేయండి

**- ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ**



**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్....**జిల్లాలో బర్డ్ ఫ్లూ వైరస్ వ్యాపిస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ హరినారాయణన్.యం. నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ ల ఆదేశాల మేరకు చికెన్ షాపులను స్వచ్ఛందంగా మూసివేయాలని, ప్రజలంతా చికెన్ ఆధారిత ఆహార పదార్థాలను భుజించవద్దని ఆరోగ్య శాఖాధికారి డాక్టర్.వెంకట రమణ తెలిపారు. అధికారులతో కలిసి చిన్న బజారు సమీపంలోని చికెన్ మార్కెట్ ను ఆయన శనివారం తనిఖీ చేశారు. నిల్వ ఉన్న చికెన్ ను స్వాధీనం చేసుకుని, షాపులను మూయించారు. జిల్లా ఉన్నతాధికారుల నుంచి తదుపరి ఆదేశాలు వచ్చేంత వరకు ఎవరూ చికెన్ విక్రయాలు, కొనుగోలు జరపరాదని డాక్టర్ హెచ్చరించారు. హొటళ్లు, రెస్టారెంట్ లు, బార్లు, కర్రీస్ పాయింట్లలో చికెన్ విక్రయాలు

మిగతా 2లో

# ఏ చిన్న కష్టం వచ్చినా నేనున్నాను- ఎంపీ ఆదాల

**కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటా**

**శాంతియుత వాతావరణంలో ఎన్నికలకు వెళదాం**

**రూరల్ లో గెలిచేది మనమే**



**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్.....** నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఏ చిన్న పాటి కష్టమొచ్చినా నేనున్నాను అంటూ భరోసా కల్పించారు ఎంపీ, రూరల్ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి శాంతియుత వాతావరణంలో ఎన్నికలకు వెళదామని పార్టీ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో గెలిచేది మనమే.. అందులో ఎటువంటి సందేహం లేదు, ఏ ఒక్క కార్యకర్త కూడా నిర్లక్ష్యం చేయకుండా పార్టీ ఆదేశాలను చక్కగా అమలు చేస్తూ రానున్న ఎన్నికల్లో భారీ మెజారిటీ సాధించే దిశగా సమిష్టిగా కృషి చేయాలని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచించారు. తాను రూరల్

మిగతా 2లో

## కందుకూరు వైకాపా అభ్యర్థిగా

# కటారి అరవింద



**నెల్లూరు, మేజర్ న్యూస్** జిల్లాలోని కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కటారి అరవింద ను నియమించారు. ఈ మేరకు వైకాపా అధిష్టానం శుక్రవారం రాత్రి ప్రకటించారు. ఈమె ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ వంకి పెంచలయ్య పెద్ద కుమార్తె , ఈ సందర్భంగా ఆమెకు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు.

# మాలమహానాడు నగర అధ్యక్షుడు కమతం అశోక్ టిడిపిలో చేరిక

**- నెల్లూరు రూరల్ వైసీపీకి షాక్**

**- చరిత్ర సృష్టించే మెజారిటీతో టిడిపి, జనసేన కూటమి విజయం సాధించబోతుంది.**

**- నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే: కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.**



**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్**నెల్లూరు నియోజకవర్గంలోని 38వ డివిజన్ కు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత మాలమహానాడు నగర అధ్యక్షుడు కమతం అశోక్ వందలాది మంది యువకులతో రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, నెల్లూరు నగర మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నెల్లూరు రూరల్ వైసిపి కీలక నేతలు చాలామంది టిడిపిలో చేరుతున్నారని, వారందరి రాకతో ఇప్పటికే నియోజకవర్గంలో బలంగా ఉన్న టిడిపి జనసేన కూటమి మరింతగా బలోపేతం అవుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో చరిత్ర చూడని చరిత్ర సృష్టించే మెజారిటీతో నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ కూటమి విజయం సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ అల్లాబక్షు, టిడిపి నాయకులు శెట్టిపల్లి అనిల్, రియాజ్, బషీర్, కేశవరం చౌదరి, విష్ణు ప్రియ, మదార్ బాయ్, గౌస్, మహేష్, యూనిస్, అహ్మద్, కరిముల్లా, మాధవ్ తదితరులు పాల్గొన్నారు

# నైపుణ్యంతో కూడిన విద్య అభ్యసించాలి

**గూడూరు, మేజర్ న్యూస్** ప్రతి విద్యార్థి శాస్త్రీయ పరిజ్ఞానంపై అవగాహన, నైపుణ్యంతో కూడిన విద్యను అభ్యసించాలని నాయుడుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎండి మసూద్ అహ్మద్ విద్యార్థులకు సూచించారు. శనివారం గూడూరు పట్టణంలోని రవీంద్ర భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సైన్స్ ఎక్స్ ప్రో ను (విజ్ఞాన ప్రదర్శన ను)నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.
రవీంద్ర భారతి పాఠశాల డీన్ శ్రీనివాసులురెడ్డి లు పాల్గొన్నారు. ముందుగా సైన్స్ ఎక్స్ ప్రో(విజ్ఞాన ప్రదర్శనను)
పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇ శావణి ముఖ్య అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వనల చేసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టులను క్షుణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిదులు మాట్లాడుతూ ప్రతివిద్యార్థి నై పుణ్యంతో కూడిన విద్యను అభ్యసించి పాఠశాల'కు తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని చెప్పారు. సైన్స్ ఎక్స్ప్రో లో నైపుణ్యం చూపించిన మొదటి ముగ్గురు విద్యార్థులకు బహుమతి



ప్రధానంచేసినారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర, తల్లిదండ్రులువిద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యోగలకు రావలసిన బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**- 12వ పిఆర్సీ ప్రకటించాలి**

**- ఏపీ జెఎసినాయకుల డిమాండ్**

**గూడూరు, మేజర్ న్యూస్** గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయ ,ఉద్యోగ సంఘాలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ ఉద్యోగులకు, టీచర్స్ వర్కర్స్ అండ్ పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. జేఏసీ గూడూరు చైర్మన్ శ్రావణ్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు రావాల్సిన బకాయిలను ప్రభుత్వం విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉద్యోగుల ఖాతాల్లో ఉన్న జిపిఎఫ్ నగదును కూడా తీసుకోలేకపోతున్నామని ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి




,బాబు ,శ్రీనివాసులు ,సుధీర్, సుబ్రహ్మణ్యం రాజు, ఆధార్ భాష తదితరులు పాల్గొన్నారు .

# నివాసాలమధ్య అడవిని తలపిస్తున్న పార్కు

**ఆత్మకూరు,మేజర్న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాలు, నివాసాల మధ్య ఉన్న ఎస్ఎంకె పార్కులోపల కంపచెట్లు పెరిగి సమీప ప్రజలకు ఇబ్బందికరంగా ఉంది. గతంలో 3దశాబ్దాల క్రితం సౌదాగర్మహబూబ్ఖాన్ తమ బస్సులను నిలుపుకునేందుకు ఖాళీగా ఉన్న స్థలాన్ని స్వంతం చేసుకొని కొంతకాలనికి చుట్టూరా ప్రహరీ నిర్మించి ఎస్ఎంకె పార్కుగా ఏర్పాటు చేశారు. అప్పటినుండి పంచాయతీ ఆధీనంలో ఉంటుండేది. ఈ పార్కు చుట్టూరా తహశిల్దారు, వ్యవసాయాధికారి, సబ్ట్రెజరీ, సబ్రిసాస్ట్రార్ కార్యాలయాలు, కోర్టు, పోలీస్స్టేషన్, సబ్జైలు, ఉన్నత పాఠశాల, ప్రాధమిక పాఠశాల తదితరాలున్నాయి. కాగా పార్కు ఆవరణ కంపచెట్లతో నించి పరిసర నివాసాల ప్రజలకు అసౌకర్యంగా ఉంటూ తరచూ విషసర్పాలు ఇళ్ళవైపు సంచరిఏంచే పరిస్థితితో ఆందోళన చెందుతున్నారు. ఈచెట్లు తొలగించి తమకు ఆందోళన లేకుండా చేయాలని వారంతా కోరుతున్నారు. అయితే ఈస్థలాన్ని గతంలో పంచాయతీ వారు పోస్టల్శాఖకు విక్రయించారని, అయినా స్వాధీనం చేయలేదని పేర్కొంటూ స్థలాన్ని వివాదంలోకి నెట్టారు.



ఈలోగా కోర్టు వారు కూడా ఈస్థలం తమకు చెందుతుందని పేర్కొన్నారు. ఈవిధంగా ముక్కోణపు వివాదంలో చిక్కుకున్న పార్కు కంపచెట్లతో నిండి ఇబ్బందికరంగా ఉందని అక్కడి ప్రజలు పేర్కొంటున్నారు. స్థలం ఎవరిది అనేది ఎప్పుడు తేలినా ప్రస్తుతానికి కంపచెట్లు తొలగించాలని వారంతా మున్సిపల్ అధికారులను కోరుతున్నారు.

## వైసీపీ మైనార్టీ వింగ్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా మహమ్మద్ రౌఫుద్దీన్



**నెల్లూరు సిటీ మేజర్ న్యూస్**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నెల్లూరు చెందిన మహమ్మద్ రౌఫుద్దీన్ ను ప్రకటించారు. ఈ సందర్భంగా రౌఫుద్దీన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను శాతం పూర్తి చేస్తానని, పార్టీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభ్యున్నతికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. తన పేరును ప్రతిపాదించిన నరసారావుపేట పార్లమెంట్ ఇంచార్జ్ అనిల్ కుమార్ యాదవ్ కు ఆమోదించిన మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు వీ ఖాదర్ బాష కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఏ చిన్న కష్టం వచ్చినా నేనున్నాను- ఎంపీ ఆదాల

ఇన్చార్జ్ గా బాధ్యతలు తీసుకున్నది తక్కువ సమయం కాబట్టి కార్యకర్తలను పూర్తిస్థాయిలో కలవలేకపోయానని, కేవలం ఈ 10 నెలల కాలంలో అభివృద్ధి కార్యక్రమాలపైనే పూర్తిస్థాయిలో దృష్టి సారించడం జరిగిందని రానున్న రోజుల్లో ప్రతి కార్యకర్త కుటుంబానికి మేలు జరిగే విధంగా కార్యక్రమాలు రూపొందిస్తానని చిన్న చిన్న మనస్పర్ధలు అన్ని పక్కన పెట్టి పూర్తిస్థాయిలో ప్రత్యర్థులపై విజయం సాధించేందుకు అందరూ ఏకమై సమాయత్తం కావాలని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం సాయంత్రం ఎంపీ కార్యాలయంలో పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన 17, 18 మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ల ముఖ్య నాయకులతో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయా డివిజన్లో కార్యకర్తలు నాయకులు తమ తమ భావాలను సూచనలను సలహాలను ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డితో పంచుకున్నారు. సమీక్ష సమావేశంలో పాల్గొన్న 17, 18వ కార్పొరేషన్ల డివిజన్ల కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు అందరూ వచ్చే ఎన్నికల్లో కలిసికట్టుగా ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి నాయకత్వంలో పనిచేసి నెల్లూరు రూరల్ నియోజకవర్గం లో వైఎస్ఆర్సిపి పార్టీ అభ్యర్థి ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి అఖండ మెజార్టీతో గెలిపిస్తామని స్పష్టం చేశారు. రెండు డివిజన్ల నాయకులు తమ సంపూర్ణ మద్దత్తును ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి తెలియజేశారు. ఈ సమీక్ష సమావేశంలో నెల్లూరు నగర మేయర్ పోట్లూరు స్రవంతి జయవర్ధన్, కార్పొరేటర్లు పెనేటి సుధాకర్, టి అశోక్ కుమార్, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి రెండు డివిజన్ల వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**చికెన్ ఆధారిత విక్రయాలు**

## స్వచ్ఛందంగా ఆపేయండి

జరపడాన్ని నిషేదించామని తెలిపారు. ప్రత్యామ్నాయంగా చేపలు, మటన్, రొయ్యలు వంటి మాంసపు ఉత్పత్తులను ఆహారంగా వినియోగించుకోవాలని సూచించారు. పై ఆదేశాలను ఉల్లఘించే షాపులు, హోటళ్లు, రెస్టారెంట్లపై దాడులు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని డాక్టర్ వెంకట రమణ హెచ్చరించారు.
ఈ తనిఖీల్లో ఆరోగ్య శాఖ సూపర్ వైజర్లు, శేషయ్య, సురేంద్రనాథ్, ఇన్స్పెక్టర్ లు, సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మేమంతా వైసీపీలోనే కొనసాగుతాం.

### గ్రామాన్ని అభివృద్ధి చేసింది మంత్రి కాకాణి.



**ముత్తుకూరు, ఫిబ్రవరి 17 (మేజర్ న్యూస్)** మేమంతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతామని ఈ నిర్ణయంలోమార్పు లేదని బ్రహ్మదేవం గ్రామపంచాయతీ గిరిజన కాలనీ వాసులు స్పష్టం చేశారు. శనివారం కాలనీ నందు మీడియా సమావేశం జరిగింది. స్థానిక సర్పంచ్ సుధాకర్, జడ్పిటిసి వెంకటసుబ్బయ్య, మాజీ సర్పంచ్ కట్టా సుబ్రహ్మణ్యం, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ జమీల్, మైనార్టీ నాయకులు షేక్ మస్తాన్ ,బషీర్ సాహెబ్, పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక బిసి నాయకులు నలుబోలు చెంగయ్య మాట్లాడారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి , మండల వైకాపాఅధ్యక్షులు మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి, స్థానిక నాయకులుసహకారంతో గిరిజన కాలనీ అభివృద్ధి జరిగిందన్నారు. అన్ని మౌలిక సదుపాయాలు కల్పించబడినట్లు పేర్కొన్నారు. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గిరిజన కాలనీకి వచ్చి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం లో పాల్గొని గ్రామ అభివృద్ధి టిడిపి ప్రభుత్వ హయాంలో జరిగినట్లు చెప్పుకోవడం చాలా బాధాకరమన్నారు. వాస్తవానికి జరిగిన అభివృద్ధి అంతా వైసీపీలో జరిగిందని పేర్కొన్నారు. టిడిపి చేరిన వారందరూ మరల అధికార పార్టీలో కొనసాగుతామని చెప్పడం జరిగిందన్నారు. నాశిన రవి, నిమ్మ శ్రీనివాసులు, నిమ్మ భూదేవమ్మ , రాచగిరి ప్రసాద్ లు ఎస్ టి, బిసి వర్గాలకు చెందిన వారిని వారంతా మంత్రి కాకాణికి అండగా ఉంటారని పేర్కొన్నారు .సమావేశంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.ద

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్. 15 ఎకరాలు దగ్ధం..



**సంగం(.మేజర్ న్యూస్.)**సంగం మండలం పడమటిపాలెం పంచాయతీ పల్లిపాలెం గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో నెల్లూరు ఆదిశేషయ్య,వెంకట రమణయ్య అనే రైతులకు సంబంధించిన 15 ఎకరాల సవక తోట శనివారం దగ్ధమైంది.వెంటనే గమనించిన రైతులు స్థానికుల తో కలిసి మంటలను అదుపులోకి తెచ్చారు. సుమారు పది లక్షల రూపాయలు నష్టం జరిగిందని రైతులు తెలిపారు.



**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్** మౌలిక వసతులు సరిగా కల్పించకుండానే నగరం నుంచి కాలీ చేయించి అల్లిపురం టిడ్కో ఇళ్లకి తరలించిన కుటుంబాల్లో కరెంటు మీటర్లు నేలపైనే ఉండడం అవి డోర్స్ తీసి ఉండడంతో మరణించిన చిన్నారి కుటుంబ పరిహారం నిమిత్తం గత సంవత్సరం ఆగస్టు నెలలో కలెక్టర్ కి వినిపించినప్పటికీ ఇప్పటికీ బాధితులని ప్రభుత్వం ఆదుకోలేదు. ఈ విషయాన్ని నెల్లూరు రూరల్ ఎమ్మార్వో అందుబాటులో లేకపోవడం డిప్యూటీ ఎమ్మార్వో దృష్టికి తీసుకువచ్చి బాధితులకు న్యాయం చేయాలని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల కోరడం జరిగింది...

# మానవీయ సేవకు మహా రాజు పివి నేషనల్ అవార్డు గ్రహీత





**ఓజిలి,ఫిబ్రవరి 17,మేజర్ న్యూస్:**నెల్లూరు జిల్లా ఉదయగిరి కి చెందిన ప్రముఖ వైద్యుడు సామాజిక సేవా కార్యకర్త సీనియర్ జర్నలిస్టు డాక్టర్ ఎస్ ఎం బాషా కు అత్యంత ప్రతిష్టాత్మకమైన భారతరత్న దివంగత ప్రధాని పీవీ నరసింహారావు ప్రైడ్ ఇండియా నేషనల్ అవార్డ్ వరించింది. గతంలో విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకున్న బాషా ఈసారి మరో అవార్డు అందుకోవడం నెల్లూరు జిల్లా ప్రజలకు గర్వకారణం. జర్నలిస్టు పితామహుడు రామనాథ్ గోయంకా స్మారక అవార్డు, జమాతే ఇస్లాం వారి సేవా పురస్కారం తదితర అనేక అవార్డులు అందుకున్నప్పటికీను అంతర్జాతీయ స్థాయి అవార్డు అందుకోవడం ఇది రెండవసారి. విద్యార్థి యువజన ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్న బాషా విద్యాభ్యాసం అనంతరం ఆయుర్వేద శాస్త్రంలో బిఏఎంఎస్ పూర్తి కొంతకాలం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో డాక్టర్ గా పనిచేశారు. అనంతరం నెల్లూరు జిల్లా ఉదయగిరి లో ప్రజా వైద్యశాలను ప్రారంభించి సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని ఉచితంగా అందిస్తూ నియోజకవర్గ ప్రజలకు చిరపరచితుడయ్యారు. జిల్లా కేంద్రానికి 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉదయగిరి విద్యా వైద్య రంగాల్లో ఎంతో వెనుకబడి ఉందని గుర్తించి నాయనా సూపర్ స్పెషాలిటీ వైద్యం కోసం నెల్లూరుకు వెళ్లాలంటే నెల్లూరు చెన్నై లాంటి ప్రాంతాలకు వెళ్లాలంటే ఖర్చుతో కూడిన పని కనుక నెల్లూరు చెన్నై హైదరాబాదు ల నుంచి వైద్యులను రప్పించి తన వైద్యశాలలో ఉచితంగా వైద్య సేవలు అందించారు వైద్యంతో పాటు ఉచితంగా మందులను కూడా అందించిన ఘనత తొలిసారిగా భాషాకే దక్కుతుంది అప్పటి నెల్లూరు జిల్లా కలెక్టర్ కె రాజు పిలుపుమేరకు సారా వ్యతిరేక ఉద్యమంలో చురుగ్గా పాల్గొని చిన్నగంపల్లి నుంచి దూబగుంట వరకు జరిగిన సారా వ్యతిరేక పాదయాత్రకు నాయకత్వం వహించారు 30 ఏళ్ల క్రితమే మూడు దశాబ్దాల క్రితమే ఉదయగిరి నియోజకవర్గంలో సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని తన ప్రజా వైద్యశాలలో ఉచితంగా అందించిన ఘనత దక్కించుకున్నారు అంతేకాదు మానవీయ సేవా తత్పరతతో చాటుకున్నారు 1994 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా అప్పటి మంత్రి మాదాల జానకిరామ్ తో తలపడ్డాడు బిజెపి కంటే తలపడి ఓటమి చవిచూసినప్పటికిను బిజెపి కంటే ఎక్కువ ఓట్లు సాధించి పత్రికల్లో పతాక శీర్షికల్లో చర్చ నియాంశమయ్యారు. పార్లమెంట్ సభ్యు డు శాసనసభ్యులు, స్థానిక అన్ని స్థాయిల్లోని ప్రజాప్రతినిధులను భాగస్వామ్యులను చేసి స్పందన అనే కార్యక్రమంలో ఏర్పాటు చేసి స్థానిక సమస్యల పరిష్కారం, తీసుకోవలసిన చర్యల గురించి చర్చించి ప్రజాప్రతినిధుల దృష్టికి ప్రభుత్వం దృష్టికి సమస్యలు తీసుకుని పోవటంతో కొత్త వరవడికి శ్రీకారం చుట్టారు. నెల్లూరు జిల్లా జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షుడిగా జిల్లాలోని అనేక ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించడం ఉచితంగా మందులు కంటి అద్దాలు చెవిటి వాళ్లకు మిషన్లో కుంటి వాళ్లకు రాజస్థాన్ నుంచి తెప్పించిన పరికరాలు ట్రై సైకిల్స్ లు ఇప్పించి అప్పటి కలెక్టర్ డాక్టర్ బి రాజశేఖర్ ప్రశంసలు పొందారు నెల్లూరు జిల్లాలోని ఉదయగిరి కలిగిరి వింజమూరు కావలి నెల్లూరు నాయుడుపేట తదితర అనేక ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించారు నెల్లూరులోని తన మిత్రులైన డాక్టర్ల సహకారంతో జర్నలిస్ట్ అసోసియేషన్ నేతృత్వంలో ప్రోత్సాహంతో అధికార అధికారుల సహకారంతో మానవీయ విలువలకు పెద్దపీట వేసి ఉచిత వైద్య సహాయాన్ని అందించి పండిత ప్రముఖుల చేత అధికార అధికారుల చేత రాజకీయ నాయకుల చేత ప్రశంసలు అందుకున్నారు జిల్లా కలెక్టర్ తో సహా జిల్లా స్థాయి అధికారులు అందర్నీ వైద్యాధికారులను రెవెన్యూ అధికారులను ఉచిత వైద్య శిబిరంలో భాగస్వాములను చేయటంలో ఆయన శైలి సర్వత్రాభినందన అందుకుంది ఒక మామూలు జర్నలిస్టు ఒక మామూలు యువకుడు అంత మంది జిల్లా అధికారులను మెడికల్ క్యాంపుకు రప్పించి వేలాది మందికి ఉచిత వైద్యాన్ని మందులను ఇప్పిస్తున్నాడంటే అందరూ ఒకానొక దశలో డాక్టర్ రాజశేఖర ఆశ్చర్యపోయారు ఒక జర్నలిస్టు ఇంత పెద్ద పని చేయగలిగితే ప్రభుత్వంలో ఉన్న మనం ఎంతైనా చేయవచ్చు అని చెప్పి అధికారులను ఆరోజు ఆదేశించడం కూడా భాషా చరిత్రలో మరుపురాని కట్టంగా పేర్కొనవచ్చు అదేవిధంగా చిన్నప్పటినుంచి ప్రగతిశీల ఉద్యమాల వైపు ఆకర్షతులైన భాష మానవీయ సేవలో ముందుంటారు కరోనా విలయతాండవం చేస్తున్నప్పుడు ఉదయగిరి నియోజకవర్గం లోనే కాకుండా మొత్తం జిల్లా అంతట తన టీం తో అవసరమైన మేరకు వైద్య సహకారాన్ని అందించగలగటంలో భాషా కృషి సర్వత్ర అభినందనీయం అదేవిధంగా హైదరాబాద్ విశ్వనగరంగా పేరుగాంచిన హైదరాబాదులో కరోనాలో మహమ్మారి కరోనా మహమ్మారి కరోనా ప్రజలను పీడిస్తున్న దశలో ప్రభుత్వం లాక్ డౌన్ ప్రకటించిన నేపథ్యంలో హైదరాబాదు పేదల బతు రోజువారి కూలీలు పేదల బతుకులు కోవిడ్ 19 చిత్రం చేసిన దశలో వలస కూలీలు బతుకులు రోడ్డున పడ్డాయని ఒక్క పూట కూడా తినడానికి తిండి లేని దయనీయ స్థితిగతులను హృదయ విదారక దృశ్యాలను చూసి చలించిపోయిన తాను వారి భోజన సదుపాయం కోసం కలిగించాలని న్యూస్మేట్ మీడియా సర్వీసెస్ ద్వారా న్యూస్ ద్వారా రోజు రెండు వందల యాభై నుంచి 300 మందికి భోజన సౌకర్యంతో పాటు ఒక్క లీటరు స్వచ్ఛమైన మినరల్ వాటర్ ను అందించగలగటం అప్పట్లో జిహెచ్ఎంసి అధికారుల ప్రశంసలకు కారణమైంది ఆకలి కొన్న వారు ఎవరు కరోనాలో ఆకలితో చావకూడదని ఆయన ఆలోచన సర్వత్ర చాలామందికి మార్గదర్శకమైంది ఆయన ప్రారంభించిన భోజన పంపిణీ ఆయన చాలామంది సహకరించి దాన్ని ముందుకు తీసుకెళ్లారు ఆయనను ఆదర్శంగా తీసుకుని న్యూస్ టీం చేసిన పనులు హైదరాబాదులోని భుజం జాయి మార్కెట్ కరాచీ బేకరీ నాంపల్లి స్టేషన్ ఉస్మానియా హాస్పిటల్ రాయల్ లాడ్జి తదితర 50 చోట్ల కేంద్రాలు ఏర్పాటు చేసి రోజు వారి కూలీలకు అన్నం లేని విహారీలకు భోజన సౌకర్యం కల్పించి వారి పెద్ద మనసును చాటుకున్నారు రంజాన్ మాసంలో న్యూస్మెట్ జర్నలిస్టులు తమ కుటుంబం సభ్యుల కోసం కుటుంబ ఖర్చులకోసం దాచుకున్న డబ్బులను సైతం ఈ పేదలకు ఆహార పంపిణీ కోసం వెచ్చించమని చెప్పి ఆయన ఇచ్చిన పిలుపుకు స్పందించి వచ్చిన జర్నలిస్టుల సహకారంతో ఈ కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది రంజాన్ షాపింగ్ మానుకోండి రంజాన్ షాపింగ్ మానుకోండి ఆకలితో ఉన్నవాడికి పట్టడం పెట్టండి మీ షాపింగ్ డబ్బులు తీసుకువచ్చి పేదలకు అన్నదానం చేయండి అని ఆయన ఇచ్చిన పిలుపు హైదరాబాద్ నగరంలో మారుమోగింది అదేవిధంగా హైదరాబాద్ శివారు ప్రాంతంగా ఉన్న పాతబస్తీ హసన్ నగర్ లోని బాబా నగర్ లో రెక్కాడితే గాని డొక్కాడని కూలీలు పని లేక ఇబ్బంది పడుతున్నప్పుడు వారి కుటుంబానికి అవసరమైన రోజులకు సరిపడే సామాగ్రిని బియ్యం పప్పులు, నిత్యవసరాలను నెల రోజులకు సరిపడే నిత్యవసరాలను అందించి దయా గుణాన్ని చాటుకున్నారు అయితే ఈ సహాయం మొత్తం తాము చేసిన సేవ మొత్తం అన్నం పాకెట్ల దగ్గర్నుంచి బియ్యం పాకెట్ల సరఫరా వరకు మంచినీళ్ల దగ్గర నుంచి టీలు వరకు కూడా అందించినటువంటి ఈ సేవ ఈ సేవ మానవీయ సేవలను చాలామంది సమాచార డైరెక్టర్ కావచ్చు డైరెక్టర్ సమాచార శాఖలోని డిప్యూటీ డైరెక్టర్లు జిహెచ్ఎంసి లోని డిప్యూటీ కమిషనర్లు కమిషనర్లతో సహా అభినందిస్తున్నప్పుడు ఇది చాలా గొప్పమని అని చెప్పినప్పుడు ఈయన ఒక సమావేశంలో చెప్పిన మాటలు కళ్ళకు నీళ్లు తెప్పించేటటువంటి దయనీయంగా ఉన్నాయి. ఈ సహాయం నేను చేయటం లేదు లేదా మా టీమ్ చేయటం లేదు అల్లా కృప వల్ల అల్లా ఆదేశం మేరకు అన్నార్తులకు అన్నం పెట్టమని రంజాన్ మాసంలో నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించమని పట్టెడు నా అల్లా చెప్పిన ఆదేశం మేరకు అంటున్నామే కానీ సహాయం అనేది నేను సహాయం చేసే వారిని కాదు నేను దానం చేసేవాడిని కాదు దాతలకు దాత అల్లా ఒక్కడే సహాయం చేసేవాడు అల్లా ఒక్కడే తాను నిమిత్తమాత్రుని తాను ఒక సేవకున్ని మాత్రమే అని చెప్పి ఆ నాటి సభలో ఆయన చెప్పిన మాటలు బహుశా అవి విన్న వాళ్ళ కళ్ళు చమర్చై తావనంత పనిచేసిన పత్రికల్లో గాని టీవీల్లో గాని ఎలాంటి ప్రచారం పొందకుండా ఎలాంటి ప్రచారానికి అవకాశం ఇవ్వకుండా తన ముఖాన్ని చాటేసుకొని తన ఫేస్ను పక్కన తిప్పుకొని కేవలం వాళ్లకు వాళ్ల ఆకలి తీర్తే చాలు వాళ్ళు దప్పిక తీర్తే చాలు వాళ్లకు నివాసం ఏర్పాటు చేస్తే చాలు వాళ్లకు ఇక్కడి నుంచి వారి గ్రామాలకు వెళ్లటానికి కాళ్లు నడిచిపోయేటటువంటి పరిస్థితి లేదు కాబట్టి వాళ్లకు ట్రైన్ ద్వారా బస్సు ద్వారా వారి గ్రామాలకు పంపిస్తే చాలు అందుకోసమే తాను ఉన్నానంటూ ప్రకటించడం పలువురిని ఆశ్చర్యపరిచింది తానే కాదు తన టీం ఖర్చులు కూడా ఒక పూట అవసరమైతే మనం అన్నం మానుకున్నాం ఒకపూట మనం విలాసాలు మానుకుందాం ఒకపూట సిగరెట్ తాగటం మానేద్దాం ఒక పూట టీలు తాగడం మానేద్దాం ఒక పూట కూల్ డ్రింక్ తాగడం మానేద్దాం ఈ డబ్బుతో పేదలకు అన్నం పెడతాం ఈ డబ్బుతో వాళ్లకు చార్జీలు ఏర్పాటు చేసి వారి స్వగ్రామానికి పంపిద్దాం అన్న నిర్ణయం సర్వత్రాభినందనీయం అందరికీ ఆమోదయోగ్యం అందుకే విశ్వ గురువు ఫౌండేషన్ వారు ఆయన సేవలకు మెచ్చి అప్పటి రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి ద్వారా అత్యున్నత పురస్కారాన్ని అందించారు

## ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

-సిపిఎస్ రద్దుచేయాలి

-జేపిసి చైర్‌పర్సన్ శైలజ



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యవైఖరి విడనాడి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యలను పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేయాలని, పాతపెన్షన్ విధానం అమలుచేయాలని ఆత్మకూరు తాలూకా జెపిసి చైర్‌పర్సన్, తాలూకా ఎన్జీవో సంఘ అధ్యక్షురాలు బి.శైలజ డిమాండ్ చేశారు. శనివారం జేపిసి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆత్మకూరులో తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా శైలజ ప్రసంగిస్తూ ఎన్నివిధాలా విన్నపాలు చేస్తున్నా, ఉద్యమాలు, ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం ఆలకించడం లేదని, తగు చర్యలు తీసుకోవడం లేదన్నారు. దాంతో పోరాటాలు కొనసాగించాల్సిన పరిస్థితి అనివార్యమైందని, అందరం సంఘటితంగా భవిష్యత్తులో పోరాటాలు చేయాల్సి ఉందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలని, అందరి ఆకాంక్షలను, సమస్యలను గమనించాలని శైలజ కోరారు. ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బకాయిలు, జిపిఎఫ్, ఏపిజిఎల్ఐ, సరెండర్‌లీవులు, టిఏ బిల్లులు, డిఏ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, 11వ పిఆర్‌సిలో ఐఆర్ 30శాతం ప్రకటించాలని, సిపిఎస్ విధానం రద్దుచేయాలని, పాత పెన్షన్ విధానంను అమలుచేయాలని శైలజ డిమాండ్ చేశారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్దీకరించాలని కూడా ఆమె డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జేపిసి ప్రధానకార్యదర్శి బల్లి చంద్రశేఖర్, ఉత్తయ్య, ఉపాధ్యక్షులు గోవర్దన్, బషీరా, కోశాధికారి సుప్రియ, సిద్ధం సుధాకర్, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ నాయకులు సుధాకర్, రజని, రేష్మ, గురుప్రసాద్, చాణక్యం, వెంకటేశ్వరరావు,పలువురు ఉద్యోగులు, పెన్షనర్లు తదితరులు పాల్గొన్నారు.

## బర్డ్ ఫ్లూ చర్యలను ముమ్మరం చేసిన జిల్లా యంత్రాంగం



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)**:జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా లో విస్తృతం గా బర్డ్ ఫ్లూ నివారణ చర్యలను జిల్లా యంత్రాంగం చేపట్టింది. జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ మహేశ్వరుడు ఆధ్వర్యంలో పశు వైద్యాధికారులు సిబ్బంది, ఆధ్వర్యంలో గుమ్మల్లదిబ్బ, దామరమడుగు, చాటగొట్లల గ్రామాల లో రాపిడ్ బృందాలతో పర్యటించి బర్డ్ ఫ్లూ నివారణ చర్యలు చేపట్టారు. చాటగొట్లల సమీపంలోని కోళ్ళ ఫారం షెడ్ ను పంచాయితీ అధికారులు మూసి వేయించారు,అలాగే పలు గ్రామాలలో కోడి మాంసం దుకాణాలను మూసివేయించి, గ్రామాలలో పరిశుభ్రత చర్యలు చేపట్టారు . కోళ్ళ వ్యాధులను వ్యాప్తి చెందకుండా 344 కోళ్లను చంపి వేసినట్లు, కోడి గుడ్లను పగలగొట్టినట్లు జెడి తెలిపారు. అలాగే 3 రోజుల పాటు చికెన్ దుకాణాలను తెరవకూడదని, ప్రజలు కూడ అప్రమత్తంగా ఉంటూ కోడి మాంసం, గుడ్లు వినియోగించరాదని తగు జాగ్రత్తలు పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జెడ్పీ సిఈఓ కన్నమ నాయుడు ఆధ్వర్యంలో బుచ్చిరెడ్డిపాలెం పంచాయితీ పరిధి లో పలు గ్రామాలలో పర్యటించి చికెన్ దుకాణాలను తెరవకుండా చర్యలు చెప్పటి ప్రజలకు అవగాహన కల్పించారు.చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేశారు. జిల్లా పంచాయితీ అధికారి సుస్మిత ఆధ్వర్యంలో పొదలకూరు మండలం లోని 24 పంచాయితిలలో బ్లీచింగ్ చల్లడం , పరిసరాలను శుభ్రం చేయడం వంటి పారిశు ధ్య కార్యక్రమాలు నిర్వహించారు . గ్రామలలోకి కోళ్ళను తరలించకుండా చెక్కపోస్ట్ లను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు డీపీఓ తెలిపారు.

# మహిళలకు ఆర్థికవెసులుబాటు కల్పించిన ఘనత జగనన్నదే





-'ఆసరా'విజయోత్సవ సంబరాల్లో మేకపాటి

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో మహిళలకు ఆర్థిక వెసులుబాటు కల్పించిన, ఆసరాద్వారా ఆదుకున్న ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిదేనని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరు మున్సిపల్‌పరిధిలోని శ్రీధర్‌గార్డెన్స్ కళ్యాణమండపంలో ఏర్పాటుచేసిన నియోజకవర్గస్థాయి ఆసరా విజయోత్సవాల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఆత్మకూరు, ఏఎస్‌పేట, అనంతసాగరం, సంగం, చేజర్ల, మర్రిపాడు మండలాల వైఎస్‌ఆర్‌క్రాంతిపథకం వివోఏలు, ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని మెప్మా రీసోర్స్‌పర్సన్‌లు పాల్గొన్న ఈకార్యక్రమంలో తొలుత జ్యోతిప్రజ్వలనం గావించిన ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా విక్రమ్‌రెడ్డి ప్రసంగిస్తూ వైకెపి,మెప్మా సిబ్బంది ఆసరా తదితర సంక్షేమపథకాలను సక్రమంగా అమలుచేసి మహిళలను ఆర్థికంగా బలోపేతంచేశారని, వారు అందించిన సేవలు అమోఘం, అత్యంతసంతృప్తికరం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇదేమాదిరిగా భవిష్యత్తులో కూడా నాణ్యతగా సేవలందించాలని ఆయన కోరారు. గత ప్రభుత్వం మహిళలకు రుణమాఫీ అని హామీఇచ్చినా అమలుకాలేదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటప్రకారం అమలు చేశారన్నారు. గతంలో నిర్వీర్యమైన పొదుపు సంఘాలను జగనన్న వివిధ పథకాల ద్వారా బలోపేతం చేయడంతో మహిళలు ప్రయోజనం పొందుతూ సంతోషంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా వివోఏలు, మెప్మా ఆర్‌పిలకు ఎమ్మెల్యే స్వంత నిధులతో సమకూర్చిన సమదుస్తులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు మండలాధ్యక్షుడు, జిల్లా మండలాధ్యక్షులసంఘ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఏఎస్‌పేట, అనంతసాగరం, మర్రిపాడు మండలాధ్యక్షులు బోయళ్ళ పద్మజారెడ్డి, పెయ్యల సంపూర్ణమ్మ, గంగవరపు లక్ష్మిదేవి, ఆత్మకూరు, ఏఎస్‌పేట, చేజర్ల మండల జెడ్పిటిసి మెంబర్లు పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ, పీర్లపార్థసారథి, కౌన్సిలర్ చెరుకూరు కామాక్షయ్యనాయుడు, నాయకులు ఇందూరు వెంకటరమణారెడ్డి, కొండా వెంకటేశ్వర్లు, కంఠాబత్తిన రఘునాథ్‌రెడ్డి, గంగవరపు శ్రీనివాసులునాయుడు, కోనంకి శ్రీనివాసులునాయుడు, కాటంరెడ్డి నారశింహారెడ్డి, తుమ్మల గంగాధర్‌రెడ్డి, సయ్యద్ జమీర్‌బాషా, మెప్మా సిఏంఎం వి.అంకయ్య, సివో జి.మాధవి, వైకెపి ఏసి వెంకటేశ్వర్లు, ఏపిఎం వెంకమ్మ, సిసి శ్రీనివాసులు, ఆర్‌పిలు, వివోఏలు, సిసిలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు ప్రజాస్వామ్య వజ్రాయుధం






-వినియోగం ఆవశ్యకం

-సిడిపివో సునీలత

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:**ప్రజాస్వామ్యభారతావనిలో పాలకులను ఎన్నుకునేందుకు ఓటు వజ్రాయుధమని, ఓటును హక్కుగా అందరూ భావించాలని, ఆ ఓటును తప్పకుండా వినియోగించుకోవాలన్నదే ఎన్నికల కమీషన్ ప్రధాన లక్ష్యమని ఆత్మకూరు ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరు పట్టణంలో మహిళలకు ఓటు గురించి అవగాహన కల్పించేలా ర్యాలీ, సదస్సు నిర్వహించారు. ఎల్‌ఆర్‌పల్లి అంగన్‌వాడీకేంద్రపరిధిలోని అన్ని ప్రాంతాల్లో వారు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన అవగాహనా సదస్సులో సిడిపివో సునీలత ప్రసంగించారు. ఓటు హక్కును, ఓటు విలువను, ఓటు వినియోగం గురించి మహిళలంతా తగిన అవగాహనతో చైతన్యవంతులు కావాలని సునీలత కోరారు. ఎలక్షన్‌కమీషన్ ఆధ్వర్యంలో అర్హులందరూ ఓటు హక్కుపొందేలా అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. భారతదేశంలో ప్రజాస్వామ్య పరిపాలన అయినందున ప్రజాప్రతినిధులను ఓటుద్వారా ఎన్నికచేసుకోవాల్సిన విషయం తెల్సిందేనని, అయితే ఓటు మన పాలకులను మనమే నిర్ణయించాల్సి ఉన్నందున 18సంవత్సరాలు నిండిన వారంతా తప్పకుండా ఓటరుగా నమోదు కావాలని వారు పేర్కొన్నారు. అందుకుగాను బిఎల్‌వో వ్యవస్థ రూపొందించి అమలులోకి తెచ్చారని, ఓటర్లకు అందుబాటులో ఉండేలా ప్రతిపోలింగ్ కేంద్రానికి ఒక బిఎల్‌వోను నియమించారని పేర్కొన్నారు. ఓటు విలువను అందరూ తెలుసుకోవాలని, అర్హులందరూ ఓటును హక్కుగా భావించి పొందాలని, ఓటర్లందరూ తప్పకుండా ఎన్నికల్లో తమ ఓటును వినియోగించుకోవాలని సునీలత కోరారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పి.రాధ, షేక్ షకీలా, ఆర్.సుప్రజ, కె.రమణమ్మ, గుల్జార్‌బేగమ్, జి.సుప్రజ, పి.సుధారాణి, టి.సునీత, కె.చెంచులక్ష్మి, కె.చెంచమ్మ, నీలిమ, డి.పద్మావతి, కేశవమ్మ, సాహెరా, కె.సుజాత, గర్భిణీలు, బాలింతలు, పలువురు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టు వద్ద ఆందోళనకరం

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోని జెఆర్‌పేట ప్రాంతంలో రెండు కల్వర్టులు ఆందోళనకరంగా ఉన్నాయని అనాదిగా అధికారుల దృష్టికి తీసుకెళు తున్నా ఏమాత్రం స్పందించడం లేదు. ఈకల్వర్టులకు అంచుల గోడలు లేకపోగా అంచుల్లో శ్లాబ్ కూడా దెబ్బతిని ఉంది. రాత్రివేళ ద్విచక్రవాహనకారులు మరింతగా ఆందోళన చెందుతున్నారు. తరచూ ద్విచక్రవాహనాల ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. ఆందోళనకరంగా ఉన్నాయని నాలుగేళ్ళుగా పదేపదే అధికారుల దృష్టికి తెస్తున్నా ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఇంతటి ఆందోళనకరమైన అంశాల గురించి కూడా పట్టించుకొనకుండా నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరించడం అధికారులకు, పాలకులకు తగునా, ఇది పెద్ద వ్యయంతో కూడిన పనా అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# అర్హులందరూ ఓటరుకావాలి

**-వినియోగించుకోవాలి**

**-సూపర్‌వైజర్ నారాయణమ్మ**





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:**అర్హులైన వారంతా ఓటర్లుగా ఉండాలి, ఎన్నికల్లో తప్పకుండా ఓటును వినియోగించుకోవాలన్నదే ఎన్నికల కమీషన్ ప్రధాన లక్ష్యమని ఆత్మకూరు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎన్.కేశవనారాయణమ్మ పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరు మండలం కరటంపాడులో ఓటరు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా ఓటర్లకు తగిన అవగాహన పెంనపొందించేలా నారాయణమ్మ పర్యవేక్షణలో అంగన్‌వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో ర్యాలీ, సదస్సు నిర్వహించారు. గ్రామంలోని అన్ని ప్రాంతాల్లో బ్యానర్లు, ప్లకార్డులు చేతబూని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన అవగాహనా సదస్సులో నారాయణమ్మ తమవంతుగా తమ శాఖతరపున తమ సిడిపివో పి.సునీలత సారథ్యంలో మహిళలకు ఓటుపట్ల అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఓటుతోనే మన పాలకులను మనమే నిర్ణయించాల్సి ఉన్నందున 18సంవత్సరాలు నిండిన వారంతా తప్పకుండా ఓటరుగా నమోదు కావాలని ఆమె పేర్కొన్నారు. ఓటు విలువను అందరూ తెలుసుకోవాలని, అర్హులందరూ ఓటును హక్కుగా భావించాలని, ఓటర్లందరూ తప్పకుండా ఎన్నికల్లో తమ ఓటును వినియోగించుకోవాలని నారాయణమ్మ కోరారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు బి.సామ్రాజ&ఓయం, కె.సురేఖ, షేక్ బీబీజాన్, పి.నిర్మలకుమారి, కె.జె.ఐ అనసూయ, డి.నిశి, అంగన్‌వాడీకేంద్ర సహాయకులు షేక్ హాఫీజా, పి.వీణ, పలువురు గర్భిణీలు, బాలింతలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## రథసప్తమిలో పాల్గొన్న ఎమ్మెల్యే రామిరెడ్డి ,టిడిపి ఇన్చార్జి కావ్య.





**కావలి మేజర్ న్యూస్:** కావలి బృందావన కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి రథసప్తమికి శనివారం దేవస్థానంలో జరిగిన పూజా కార్యక్రమంలో కావలి నియోజకవర్గం ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కావ్యకృష్ణారెడ్డి పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని వారిని వేద పండితులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు 50,000 నగదు







**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :**ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో ఇటీవల మృతి చెందిన ఐదు మంది కుటుంబాలకు శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచి పరమేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి 10000 రూపాయల వంతున మొత్తం 50000 నగదును పంపిణీ చేశారు. 23వ వార్డు పరిధిలోని నెల్లూరు పాలెం ముస్లిం కాలనీలో ఇటీవల మృతి చెందిన దండే కొండమ్మ కుటుంబ సభ్యులను నిత్య అన్నదాత కంచి పరమేశ్వర రెడ్డి పరామర్శించారు. ఆమె కుటుంబ సభ్యులకు 10000 ఆర్థిక సహాయం పరమేశ్వర రెడ్డి అందజేశారు. 21వ వార్డు పరిధిలోని ఎల్ఐసి కార్యాలయం సమీపంలో ఇటీవల మృతి చెందిన ఇమామ్ హుస్సేన్ కుటుంబాన్ని పరామర్శించిన నిత్య అన్నదాత కంచి పరమేశ్వర రెడ్డి వారికి 10000 నగదును ఆర్థిక సహాయం చేశారు. 21వ వార్డు మోడల్ ఎస్టి కాలనీలోని ముట్లూరు రంగమ్మ అనే గిరిజన రాలు ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబాన్ని పరామర్శించిన నిత్యాన్నదాత కంచి పరమేశ్వర రెడ్డి ఆ గిరిజన కుటుంబానికి 10,000 ఆర్థిక సహాయం అందజేశారు. 20 వార్డు పరిధిలోని ఎరుకలసాని నగర్లో ఇటీవల మృతిచెందిన కావాటి తిరుపతమ్మ కుటుంబాన్ని పరామర్శించి వారికి 10000 ఆర్థిక సాయం అందజేశారు. ఇదేవిధంగా ఏడో వార్డు పరిధిలోని ముస్లిం వీదిలోని ఇటీవల మృతి చెందిన షరీఫ్ కుటుంబాన్ని పరామర్శించిన నిత్య అన్నదాత కంచి పరమేశ్వర రెడ్డి వారికి 10000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్లు కామాక్షయ్య నాయుడు, సురా భాస్కర్ రెడ్డి, ఏడో వార్డు వైసిపి ఇన్చార్జ్ జమీర్ భాష నిత్యాన్నదాత కంచి పరమేశ్వర రెడ్డి అందిస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ కుడుముల సుధాకర్ రెడ్డి, ట్రస్ట్ సభ్యులు అశోక్ రెడ్డి, శేషారెడ్డి, కంది చంద్రన్న, మెప్మా ఆర్ పిలు జబీనా, సుష్మ , ఆశా కార్యకర్త మహబూబ్ జానీ, ఇందిరా, తదితరులు పాల్గొన్నారు

# 22వ డివిజన్లో టిడిపిలోకి భారీగా చేరికలు



**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్** నెల్లూరు నియోజకవర్గంలోని 22వ డివిజన్ కు చెందిన నాయుడు మనోజ్ రెడ్డి మిత్రబృందంతో రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో శనివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని ఎమ్మెల్యే కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వాడ వాడలా యువత, మహిళలు, రైతులు పెద్ద ఎత్తున వివిధ వర్గాలవారు టిడిపిలో చేరెందుకు ముందుకు వస్తున్నారన్నారు. సామాన్య మధ్యతరగతి కుటుంబాల్లో వైసిపి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ప్రజల్లో బలమైన ఆకాంక్ష ఉందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం జరగాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. తెలుగుదేశం పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత ఉంటుందని, రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే అది చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని అన్నారు. పై కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కంటే సాయిబాబు, టిడిపి నాయకులు అరవ శ్రీనివాసులు, చెవిరెడ్డి అశోక్ రెడ్డి, నూకరాజు మదన్ కుమార్ రెడ్డి, పులి హరికృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజాసంక్షేమమే ధ్యేయంగా “సమరానికి సంసిద్ధం.

**- టీడీపీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ.**

**- పలు కీలక అంశాలపై నగర నియోజకవర్గ పరిధిలోని 28 డివిజన్ల ముఖ్యనేతలతో సమావేశం**

**- నెల్లూరు నారాయణ క్యాంప్ కార్యాయంలో టీడీపీ నేతలతో భవిష్యత్ కార్యాచరణపై సమీక్ష.**



**నెల్లూరు మేజర్ న్యూస్:**మరికొన్ని రోజుల్లో రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని టీడీపీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని మాజీ మంత్రి, నగర నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ పొంగూరు నారాయణ పిలుపునిచ్చారు. శనివారం నెల్లూరు గోమతి నగర్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో ఆయన రానున్న ఎన్నికలు, బాబు షూరిటీ – భవిష్యత్ గ్యారెంటీ, ఓటర్ల జాబితాలపై విశ్లేషణ, తదితర ముఖ్య అంశాలపై 28 డివిజన్ల పరిధిలోని టీడీపీ ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. పలు కీలక అంశాలపై టీడీపీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా సమరానికి సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎన్నికలకు సమయం చాలా తక్కువగా నేపథ్యంలో ప్రతి ఒక్కరు సంసిద్ధంగా ఉండాలని సూచించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రతీ నాయకుడు, ప్రతీ కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లాన్నారు. ప్రతి నిత్యం ప్రజల్లో ఉండడంతో పాటు స్థానిక సమస్యల పరిష్కారంపై వీలైనంతవరకు దృష్టిసారించాలని సూచించారు. అలాగే గత ఐదేళ్లుగా వైసీపీ ప్రభుత్వంలో జరగని అభివృద్ధిని కూడా వారికి క్షుణ్ణంగా తెలియజేయాలని ఆయన సూచించారు. ప్రజాసంక్షేమాన్ని వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే, పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తి చేయడంతో పాటు నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మున్సిపల్ మాజీ చైర పర్సన్ తాళ్లపాక అనూరాధ, మాజీ జడ్పీటీపీ ముప్పాళ్ల విజేతరెడ్డి, నగర అధ్యక్షులు మామిడాల మధు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలేటిపాడులో బాబు షూరిటి-భవిష్యత్తుకు గ్యారెంటీపై ఇంటింటి ప్రచారం.

**చిట్టమూరు మేజర్ న్యూస్** వైకాపా ప్రజా వ్యతిరేక పాలన, అరాచకాలకు అడ్డుకట్ట వేసి, తెలుగుదేశం పార్టీని ఆదరించాలని గూడూరు మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు. శనివారం చిట్టమూరు మండలం ఆలేటిపాడులో బాబు షూరిటి- భవిష్యత్తుకు గ్యారెంటీకార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను వివరించి,కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్న ఆయన సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి వివరించారు.2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించి,చంద్రబాబు నాయుడును ఆశీర్వదించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు,నాయకులు మారంరెడ్డి జనార్ధన్ రెడ్డి, బసివిరెడ్డి కృష్ణారెడ్డి, నల్లారెడ్డి రాజేష్ రెడ్డి,గుండుబోయిన కస్తూరయ్య,ఎస్ కె రషీద్,కమతం పోలయ్య,సిహెచ్



మురళీధర్, మండల నాయకులు,కార్యకర్తలు, గ్రామస్థులు పలువురు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇంటిలో చోరీ- 10 లక్షలు చోరీ

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరులోని చెర్లో తోటలో వేంచేసియు అన్న శ్రీ సాయిబాబా ఆలయం వెనకాల నివాసముంటున్న చిలకపాటి మాల కొండయ్య ఇంటిలో జరిగిన చోరీ సంఘటనలో సుమారు పది లక్షల రూపాయలు విలువచేసే బంగారు ఆభరణాలు 20వేల రూపాయల నగదు చోరీకి గురైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు ఈ ఫిర్యాదు మేరకు కావలి డిఎస్పి వెంకటరమణ నెల్లూరు నుండి క్లూస్ టీం కూడా వచ్చారు క్లూస్ టీం బృందం వేలిముద్రలను సేకరించి వెళ్లారు ఈ సందర్భంగా కలిగిరి సీఐ ఫిరోజ్ మాట్లాడుతూ మాలకొండయ్య కుటుంబ సభ్యులు సతీమణి నారాయణమ్మ టైలరింగ్ నేర్చుకునేందుకు ఎనిమిది గంటలకు శిక్షణ కేంద్రానికి వెళ్తుందని పిల్లలు ఉదయాన్నే పాఠశాలలకు వెళ్తారని ఆయన తెలిపారు ఈ సమయాన్ని గుర్తించిన ఆగంతకులు సుమారు మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో ఎవరూ లేని సమయాన్ని గుర్తించి ఇంట్లోకి చొరబడి ఈ దురాగతానికి పాల్పడి వంటగదికి సమీపంలో ఉన్న కిటికీ గ్రిల్ ఊడదీసి లోపల ప్రవేశించి బీరువాలో ఉన్న బంగారం 20 సవర్లు 200 నగదు దోచుకెళ్లినట్లు ఆయన తెలిపారు నారాయణమ్మ శిక్షణ కేంద్రం నుండి ఒంటిగంటకు ఇంటికి రాగానే గేటు తాళాలు ఇంటి తాళాలు వేసి ఉండడం గమనించి లోపలికి వెళ్లి చూడగా బీరువా తెరిచి ఉండడంతో ఆశ్చర్యానికి లోనైంది బీరువాలో చూడగా



బంగారం నగదు చోరీ కావడంతో భర్తకు సమాచారం అందించింది భర్త ఇంటికి వచ్చి విషయాన్ని తెలుసుకున్నారు ఈ విషయాన్ని పోలీసులకు క్లూస్టీంకు తెలియజేశారు వారు హుటాహుటిన సంఘటన స్థలాన్ని చేరుకుని వేలిముద్రల సేకరణ జరిగిన సంఘటన విధానాన్ని తెలుసుకొని దర్యాప్తు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ సిహెచ్ కోటిరెడ్డి పోలీస్ సిబ్బంది ఉన్నారు

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి జీవితకాలం రుణపడి ఉంటా

## రాష్ట్ర మైనారిటీ విభాగ కార్యదర్శి.షేక్ షాకత్ అలీ

**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్.** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి సామాన్య కార్యకర్తగా పనిచేస్తూ, ఏఎస్ పేట మండలంలోని అనుమ సముద్రం గ్రామ పంచాయతీ ఎన్నికలలో వార్డు సభ్యునిగా గెలిచి 2013 నుంచి 2018 గ్రామ ఉప సర్పంచ్ గా,2017 నుండి 2023 వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ప్రెసిడెంట్ గా,2021 రెండవసారి వార్డు సభ్యునిగా,2022 జిల్లా వక్ఫ్ బోర్డ్ వైస్ ప్రెసిడెంట్ గా నా వంతు పార్టీ కోసం పనిచేయడం చాలా సంతోషాన్ని కలిగించిందని నూతనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ విభాగ కార్యదర్శిగా ఎంపికైన షేక్ షౌకత్అలీ పేర్కొన్నారు శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత సంవత్సరంలో హర్ దిల్ మే వైయస్సార్ హమ్ సబ్ జగన్ కే సాత్ అనే కార్యక్రమాన్ని మన ప్రియతమ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,రాష్ట్ర మైనారిటీ అధ్యక్షులు వి ఖాదర్ బాషా సూచనలతో ఆత్మకూరు నియోజకవర్గంలో ఉన్న ప్రతి మసీదు ను సందర్శించి అక్కడి వాస్తవ పరిస్థితులను రాష్ట్ర అధ్యక్షులు కు తెలియపరచడం చాలా సంతృప్తిని ఇచ్చినట్లు తెలిపారుఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు పార్టీ ప్రముఖ సలహాదారుల చేతుల మీదుగా ప్రశంస పత్రం కూడా గత మూడు నెలల క్రితం తీసుకోవడం జరిగిందని తెలిపారు తనకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ విభాగంలో చోటు కల్పించినందుకు ముఖ్యంగా జగనన్నకు జీవితకాలం రుణపడి ఉంటానని



తెలిపారు తనకు రాష్ట్ర కమిటీలో అవకాశం కల్పించేందుకు ప్రతిపాదించి పూర్తి సహాయ సహకారాలు అందించిన మన ప్రియతమ శాసనసభ్యులు మేకపాటి విక్రం రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుకుంటూ ఆయన కోసం ఒక సైనికుని వలె పనిచేస్తానని పేర్కొన్నారు అలాగే మన ప్రియతమ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ప్రతిపాదనను ఆమోదించి రాష్ట్ర కమిటీ లో తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర మైనారిటీ అధ్యక్షులు వి ఖాదర్ భాషాకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అలాగే మండలంలో ఉన్న మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు రాబోవు ఎన్నికలలో జగనన్నను ముఖ్యమంత్రి చేసుకునేందుకు మన ప్రియతమ నాయకులు మేకపాటి విక్రమ్ రెడ్డి ని తిరిగి ఎమ్మెల్యేగా గెలిపించుకునేందుకు తన వంతు శక్తివంచన లేకుండా పనిచేస్తానని పేర్కొన్నారు 2024లో రాష్ట్రంలో అత్యధిక సీట్లలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించి తిరిగి జగనన్నకు పట్టం కట్టేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని, మరో రెండు నెలల తర్వాత ప్రతిపక్షాలు గల్లంతు అయ్యే అవకాశం ఉందని తెలిపార తనకు రాష్ట్రస్థాయిలో మైనారిటీల పరంగా రాష్ట్ర మైనారిటీ విభాగంలో అవకాశం కల్పించిన పెద్దలందరికీ మరోసారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

## సాయి పేట పంచాయతీ పరిధిలోని పంట పొలాలను

## పరిశీలించిన బొల్లినేని

**కొండాపురం మేజర్ న్యూస్ :::**కొండాపురం మండలం సాయి పేట లోని చివరి తడులకు నీరందని పంటలు పరిశీలించిన ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు . మీడియాతో మాట్లాడుతూ రైతులను నిర్లక్ష్యం చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి వైకాపా కు దక్కుతుందన్నారు. వై సీ పీ ఇంచార్జీ రాజగోపాల్ రెడ్డి కేవలం సమావేశాలకు పరిమితమయ్యారని తెలిపారు. తాను నెల రోజుల నుంచి అధికారులతో మాట్లాడి మీడియా ద్వారా సమావేశాలు నిర్వహించి రైతుల సమస్యలను తెలియజేస్తున్నామని అన్నారు. వై సీ పీ ఇంచార్జీ మాత్రం వారి పరిస్థితి తెలుసుకునే ప్రయత్నం చేయలేదు అన్నారు. రాళ్ళపాడు జలాశయం నుండి నీటిని విడుదల చేస్తే వందల ఏకరాల్లో సాగు చేసిన పంటలు సకాలంలో మంచి



దిగుబడులు వస్తాయని తెలిపారు. రైతాంగం పట్ల చిత్తసుద్ధి వుంటే చివరి దశ పంటలకు సాగునీరు అందించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మామిళ్ళ పల్లి ఓంకార్, జిల్లా అధికార ప్రతినిధి యారవ క్రిష్ణయ్య, చాగంటి కృష్ణ, పోలినెని రమేష్, నర్రా నారాయణ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మనిషి ఆకారాన్ని పోలిన ఆలుగడ్డ



**వింజమూరు మేజర్ న్యూస్** ప్రకృతిలో కొన్ని అప్పుడప్పుడు కొన్ని వింతలను ప్రదర్శిస్తూ ఉంటాయి. అలాంటిదే ఆలుగడ్డ మనిషి రూపంలో ఉండడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది వింజమూరులోని బసవాచారి కూరగాయల దుకాణంలో కొన్న ఆలుగడ్డల్లో ఒకటి మనిషి ఆకారాన్ని పోలి ఉండడం వింతగా మారడం విశేషం దానిని కుటుంబ సభ్యులు చూసి సంభ్రమాశ్చర్యాలలో మునిగారు ఆ ఆలుగడ్డను పలువురు చుట్టుపక్కల వారు చూసి భలే వింతగా ఉంది అని ఆశ్చర్యానికి లోనయ్యారు బసవా చారి ఎలాంటి దృశ్యాన్ని నేను ఎప్పుడూ చూడలేదని తెలియజేశారు

## ప్రశాంతంగా ఐదవ రోజు

## బిఏ ఎల్.ఎల్.బి పరీక్షలు.

**నెల్లూరు ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:**శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం కాకుటూరులోని విక్రమ సింహపురి యూనివర్సిటీ ప్రాంగణ కళాశాలలో ఐదవ రోజు జరిగిన బిఏ ఎల్.ఎల్.బి మూడవ, ఐదవ సెమిస్టర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.ఉదయం మూడో సెమిస్టర్ 394 మంది, మధ్యాహ్నం ఐదో సెమిస్టర్ 350 మంది విద్యార్థులకు పరీక్షలను నిర్వహించారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశామన్నారు. ఈ పరీక్షలు వర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.విజయానంద కుమార్ బాబు , అసిస్టెంట్ సూపెరింటెండెంట్ డాక్టర్ కోట నీలమణికంట పర్యవేక్షణలో జరుగుతున్నాయి.

## సంక్షేమ పథకాలు అందించడంలో వాలెంటర్లు

## పాత్ర కీలకం - ఎమ్మెల్యే కిలివేటి

## వాలంటీర్ల సేవలు

## వెలకట్టలేనివి - ఎమ్మెల్యే కిలివేటి



**దొరవారిసత్రం సూర్య (మేజర్ )న్యూస్:-** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందించడంలో వాలంటీర్ల పాత్ర కీలకమైనదని, సూళ్లూరుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. ఆయన శనివారం దొరవారిసత్రం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన వాలంటీర్ల సన్మాన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చడంలో భాగంగా ప్రజలకు అందుబాటులో ఉండి అర్హులైన వారికి అవసరమైన అభివృద్ధి పథకాలను వారికి తెలియజేస్తూ పథకాలను అందించడంలో వాలంటీర్ల సేవలు వెలకట్టలేనివని అన్నారు. అనంతరం సన్మాన కార్యక్రమానికి ఎంపికైన వాలంటీర్లకు సన్మానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మండల ఉపాధ్యక్షులు గురు గోపాల్ రెడ్డి, వైఎస్ఆర్సిపి పార్టీ మండల కన్వీనర్ ఈశ్వర్ వాక శ్రీనివాసరెడ్డి, తిరుపతి డి,ఎల్,డి,ఓ వెంకటశేషయ్య, నాయకులు శ్రీనివాసులు, రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్స్ ఆంధ్ర రాష్ట్రానికి వెన్నెముక : కిలివేటి

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన వాలంటీర్ వ్యవస్థ గర్వించదగ్గ విషయమని ప్రభుత్వనికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజలకు అందిస్తున్న వారి సేవలు ఎంతో అమూల్యమని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనికి వెన్నెముక లాంటి వారని సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య అన్నారు.మండలంలోని చాగణం లలితమ్మ భాస్కర్ రావు మేమోరియల్ ట్రస్ట్ నందు ఏర్పాటు చేసిన వాలంటీర్ ల పురస్కార ప్రధానోత్సవం మండల కన్వీనర్ ఒబ్బు వెంకటరత్నం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య , నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాతుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ముందు నవరత్నాలు ప్రవేశపెట్టారని ప్రతి సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా రాష్ట్రమొత్తం ప్రతి పల్లె పట్టణ ప్రాంతాల్లో సచివాలయం వ్యవస్థని ప్రారంభించి ప్రతి గ్రామంలో 50 ఇళ్లకు ఒక వాలంటీర్ ను ప్రవేశ పెట్టి సంక్షేమ పథకాలుకు ఎలాంటి అవినీతికి తావు లేకుండా నేరుగా ప్రజల ముంగిట్లో కి తీసుకెళ్లిన ఘనత ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి కె దక్కుతుందన్నారు.దేశంలో ఏ రాష్ట్రము లేని విధంగా ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో వాలంటీర్ వ్యవస్థ ని ప్రారంభించి దేశంఅంతా మన రాష్ట్రము వైపు చూసే విధంగా తిప్పుకున్న ఘనత సియం జగన్ దని వారు పేర్కొన్నారు.ప్రజలకు ఇస్తున్న సంక్షేమ పథకాలలో వాలంటీర్ లు కీలక పాత్ర పోషించారని వారు



తెలిపారు.అనంతరం సేవా వజ్ర సేవా రత్న సేవా మిత్ర గా అవార్డు లు పొందుకున్న వాలంటీర్స్ ను సన్మానించి వారికి ప్రశంస పత్రాలు అందచేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కె సురేష్ బాబు,మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా జేసీస్ కన్వీనర్ రఘునాయుడు, మండల ఉపాధ్యక్షులు గంజి మాతయ్య యాదవ్, నాయుడుపేట ఏఎంసి డైరెక్టర్ గుండాల సురేష్ రెడ్డి, నాయకులు లింగంనాయుడు, పివి రమణా రెడ్డి, బండి బాలు, అట్ల కృష్ణయ్య, ఎల్లు మోహన్, అట్ల గోపాల్, వీరాకుమార్, ఎంపిటిసి లు, సర్పంచ్ లు పంచాయతీ కార్యదర్శులు,సచివాలయ సిబ్బంది వాలంటీర్స్ పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

# తిరుపతిని ఆంధ్రప్రదేశ్ రాజధానిగా చేయాలి.



**మాజీ కేంద్రమంత్రి చింతామోహన్ డిమాండ్.**

**నాయుడుపేట (మేజర్ న్యూస్):** తిరుపతి జిల్లా నాయుడుపేట లోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీ చింతా మోహన్ ఆధ్వర్యంలో తిరుపతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధానిని చేయాలంటూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని, ఆంధ్ర రాష్ట్ర ప్రజలు అప్పుల్లో ఉన్నారని, ఆంధ్ర రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే కాబోయే ముఖ్యమంత్రి చేత మొదటి సంతకం ప్రజల అప్పులు తీర్చే ఫైల్ మీదే సంతకం పెట్టిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఉమ్మడి రాజధాని హైదరాబాదులో ఉన్న ఆస్తులను తెలంగాణ ప్రభుత్వానికి కట్టబెట్టిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల సమయం వేళ ఉమ్మడి రాజధాని అంశాన్ని తెరపైకి తెచ్చి ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా నడుచుకుంటుందని ఇది ఆ పార్టీ అవివేకానికి నిదర్శనమని ఆయన విమర్శించారు.

# విపక్షంలో ఉన్నప్పుడు జగన్ మోహన్ రెడ్డి రాజధాని ఏర్పాటును స్వాగతించారు.

**-అధికారం రాగానే మూడు రాజధానుల పేరిట డ్రామాలు ఆడారు.**

**-సామాజిక బాధ్యతతో వాస్తవాలను సినిమాగా తీస్తే తప్పు ఎలా అవుతుంది.**

**-జగన్ రెడ్డి ఎన్ని జిమ్మిక్కులు చేసినా, గెలవబోయేది టీడీపి - జనసేన కూటమే.- షేక్. అబ్దుల్ అజీజ్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు.**

**నెల్లూరు మేజర్ న్యూస్:** నెల్లూరు నగర నియోజకవర్గం 51వ డివిజన్లోని కాపాడిపాలెం నందు నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ బాబు షూరిటి – భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేసి నారాయణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ విపక్షంలో ఉన్నప్పుడు రాజధాని ఏర్పాటును స్వాగతిస్తున్నామని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే మూడు రాజధానుల పేరుతో డ్రామాలు ఆడారని అన్నారు.సామాజిక బాధ్యతతో వాస్తవాలను సినిమాగా తీస్తే తప్పెలా అవుతుందని మీరు చేసిందే



కదా వాళ్ళు చూపుతున్నారు. మరి అందులో ఉలికిపాటు ఎందుకని ప్రశ్నించారు.తన రాజకీయ లబ్ధి కోసం రాష్ట్రాన్ని రాష్ట్ర ప్రయోజనాలను జగన్మోహన్ రెడ్డి తాకట్టు పెడుతున్నారని ఐదేళ్ల పాలన వైఫల్యాలను నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు ఇంకెన్ని నాటకాలు ఆడుతారో అని అన్నారు.సినిమా ప్రదర్శనను అడ్డుకున్న జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల తన చెత్త పాలన పై ప్రజల్లో వచ్చిన వ్యతిరేకతను ఆపగలరా అని ప్రశ్నించారు.జగన్ రెడ్డి ఎన్ని జిమ్మిక్కులు చేసినా ఎన్ని కుట్రలు చేసినా రానున్న ఎన్నికల్లో ఓడిపోవడం ఖాయమని, తెలుగుదేశం జనసేన కూటమి గెలుపు ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మీదూరి ప్రశాంత్ కుమార్, కమతం ప్రశాంత్ కుమార్, బాలా, కుమార్ మంగళం, జానా వాసు, ఎంబెటి సందేశ్, వాదనాల నరేష్, బండి ప్రవీణ్ కుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అమరా గార్డెన్ లో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు.



**నాయుడుపేట, (మేజర్ న్యూస్):** నాయుడుపేట మున్సిపాలిటీ 14 వ వార్డు అమరా గార్డెన్ లో శనివారం ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య,మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక సహకారంతో ఆ వార్డు కౌన్సిలర్ షేక్ షబ్బీర్ ఆధ్వర్యంలో మూడు కరెంట్ స్తంభాలు ఏర్పాటు చేయడంతో పాటు విద్యుత్ లైన్ ఏర్పాటు చేశారు. గత కొన్నేళ్లుగా ఈ ప్రాంతంలో విద్యుత్ సౌకర్యం లేక ప్రజలు ఇబ్బంది పడుతుండడంతో 14 వ వార్డు కౌన్సిలర్ షేక్ షబ్బీర్ ఈ ప్రాంతంలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి,విద్యుత్ లైన్ ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంత ప్రజలు కౌన్సిలర్ షబ్బీర్ కు అభినందనలు తెలియజేశారు. ఆయన వెంట వైసీపీ నాయకులు పేర్నాటి రాహుల్, షేక్ అబ్బాస్, ముత్యాలయ్య,మురళి పలువురు ముస్లిం సోదరులు ఉన్నారు.

## శ్రీ కరిమాణిక్య స్వామి వారి పాదాల ప్రతిష్ట.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):** నాయుడుపేట పట్టణంలోని తుమ్మూరులో వెలసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కరిమాణిక్య స్వామి ఆలయంలో ఈనెల 24వ తేదీన శ్రీ స్వామి వారి పాదాల ప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవంగా జరుగుతుందని బాబి, జనార్ధన్ లు ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు. ఈనెల 24వ తేదీన ఉదయం 7:45 గంటలకు శ్రీ స్వామివారి పాదాల ప్రతిష్ట తో పాటు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం జరుగుతుందని తెలియజేశారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు. వ్రతానికి అవసరమైన పూజా సామాగ్రిని నిర్వాహకులు ఉచితంగా అందజేస్తారని తెలిపారు. భక్తులు సాంప్రదాయ దుస్తుల్లో సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. శ్రీ స్వామి వారి పాదాల ప్రతిష్ట,సత్యనారాయణ స్వామి వ్రతం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.

## నైపుణ్యంతో కూడిన విద్య అభ్యసించాలి

**గూడూరు, మేజర్ న్యూస్** ప్రతి విద్యార్థి శాస్త్రీయ పరిజ్ఞానంపై అవగాహన, నైపుణ్యంతో కూడిన విద్యను అభ్యసించాలని నాయుడుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎండి మసూద్ అహ్మద్ విద్యార్థులకు సూచించారు. శనివారం గూడూరు పట్టణంలోని రవీంద్ర భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సైన్స్ ఎక్స్ ప్రో ను (విజ్ఞాన ప్రదర్శన ను)నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రవీంద్ర భారతి పాఠశాల డీన్ శ్రీనివాసులురెడ్డి లు పాల్గొన్నారు. ముందుగా సైన్స్ ఎక్స్ ఫ్రో(విజ్ఞాన ప్రదర్శనను)పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇ శావణి ముఖ్య అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టులను క్షుణంగా పరిశీలించారు. ఈ సంధర్భంగా ముఖ్యఅతిదులు మాట్లాడుతూ ప్రతివిద్యార్థి నై పుణ్యంతో కూడిన విద్యను అభ్యసించి పాఠశాల'కు తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని చెప్పారు. సైన్స్ ఎక్స్ప్రో లో నైపుణ్యం చూపించిన మొదటి ముగ్గురు విద్యార్థులకు బహుమతి ప్రధానంచేసినారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర, తల్లిదండ్రులువిద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వాలంటీర్లే గొప్ప ప్రజా సేవకులు -ఎంపీ ఆదాల

**విశ్వసనీయత, నమ్మకానికి మారుపేరు వాలంటీర్లు**

**20, 21, 22, 23, 24, 25**

**డివిజన్ల వాలంటీర్లకు ఘన సన్మానం**

**వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ,**

**ప్రజాసేవకులైన వాలంటీర్లకు భవిష్యత్తులో గొప్ప మేలు**





**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్....** సమాజాభివృద్ధిలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థలో భాగస్తులైన వాలంటీర్లు నాయకుల కంటే కూడా గొప్ప ప్రజా సేవకులని నెల్లూరు పార్లమెంటు సభ్యులు, రూరల్ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రశంసించారు. ఈ మేరకు శనివారం నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని 20, 21, 22, 23, 24, 25 మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లలో ఆయా సచివాలయాల్లో పనిచేస్తున్న వాలంటీర్లకు జరిగిన వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కార్యక్రమానికి హాజరైన వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థలో అత్యంత కీలకంగా ప్రజలకి సేవలు అందిస్తున్న వాలంటీర్లను ఘనంగా సన్మానించుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో వాలంటీర్లకు గొప్ప మేలు జరిగే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచిస్తున్నారని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. తాను అనేకమార్లు సీఎం జగనన్నకు వాలంటీర్ల సేవలు, వారి సమస్యలపైన చర్చించడం జరిగిందని తప్పకుండా భవిష్యత్తులో వాలంటీర్ల సేవలు గుర్తింపు ఇవ్వడం జరుగుతుంది అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యానించడం మంచి పరిణామన్నారు. మీ సేవలను ప్రభుత్వం గుర్తించి సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర గౌరవ పురస్కారాలతో సత్కారం అందించడం మీ సేవకు గుర్తింపు ఇవ్వడం జరిగిందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ పోట్లూరు స్రవంతి జయవర్ధన్, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, 20వ డివిజన్ ఇన్చార్జీలు రావు శ్రీనివాసరావు( ఆర్ఎస్ఆర్ ), తాళ్లూరు సురేష్ బాబు, క్లస్టర్ – 2 వైస్ ప్రెసిడెంట్ దువ్వూరు భాస్కర్ రెడ్డి, 21వ డివిజన్ కార్పొరేటర్ మొయిల్లా గౌరీ, మండల జెసిఎస్ కన్వీనర్ మొయిల్లా సురేష్ రెడ్డి, 22వ డివిజన్ కార్పొరేటర్ మూలే విజయభాస్కర్ రెడ్డి, 23వ డివిజన్ కార్పొరేటర్ ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి, క్లస్టర్ –2 అధ్యక్షులు పాతపాటి పుల్లారెడ్డి, 24వ డివిజన్ ఇన్చార్జీలు నీళ్ల సునీల్ యాదవ్ ఉడత మురళి యాదవ్, ఇసనాక సురేందర్ రెడ్డి, అన్నరెడ్డి శేఖర్, రామలింగారెడ్డి జగదీశ్ రెడ్డి, 25వ డివిజన్ ఇంచార్జ్ షేక్ నవాబ్ జాన్, కో–ఆప్షన్ సభ్యురాలు సయ్యద్ మొబీనా, వార్డు సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు, వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కావ్య గృహానికి విచ్చేసిన పి.ఏ.బి.సి డైరెక్టర్ దివాకర్.





**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో ముసునూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి కావలి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కావ్య కృష్ణారెడ్డిని కలిసేందుకు శనివారం పి.ఏ.బి.సి డైరెక్టర్ జిడిడి దివాకర్ విచ్చేశారు. ఆయనకు సాదరంగా స్వాగతం పలికి ఆయనను సత్కరించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం సమావేశ మందిరాన్ని మరియు కార్యకర్తలకు, ప్రజలకు అందిస్తున్న ఉచిత భోజన క్యాంటీన్ ఆయన పరిశీలించారు. తెలుగుదేశం పార్టీ విజయానికి కావ్య కృష్ణారెడ్డి విజయానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రామిరెడ్డి.

**కావలి మేజర్ న్యూస్:** కావలి రూరల్ మండలంలో పెద్ద పావని క్రాస్ రోడ్డు వద్ద నుండి సిరిపురం వరకు వేయునున్న సిమెంట్ రోడ్డులకు మరియు సిరిపురం రోడ్డు నుండి చలంచర్లకు వేయుతారురోడ్డుకు శనివారం రెండు కోట్ల 75 లక్షల రూపాయల కు అభివృద్ధి పనులకు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు. సిరిపురం సెంటర్లో శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం రోడ్డు పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, పెద్దపాడు క్రాస్ రోడ్డు వద్ద నుండి సిరిపురం వరకు సిమెంట్ రోడ్డును వేస్తారని సిరిపురం గ్రామం నుండి చలంచర్ల వరకు తారురోడ్డు వేస్తారని సుమారు రెండు కోట్ల 75 లక్షల వ్యయంతో ఈ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఇవే కాకుండా నియోజకవర్గం లో సుమారు సుమారు 20 కోట్ల వ్యయంతో రోడ్లు వేస్తున్నామని త్వరలో వాటికి కూడా శంకుస్థాపన చేస్తామని తెలిపారు. త్వరగా రోడ్లు వేసేందుకు కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కావలి నియోజకవర్గం లో ఎన్నడు లేని అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని



తెలిపారు. అలాగే 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర మైనారిటీ జాయింట్ సెక్రెటరీగా నాయబ్ రసూల్ నియామకం.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో గత 20 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ అనంతరం వైఎస్ఆర్సిపి పార్టీ స్థాపించినప్పటి నుండి పార్టీలో యాక్టివ్గా ఉంటూ ప్రజలకు దగ్గరవుతూ ప్రజల మన్ననలు పొందిన యువకుడు ఉత్సాహవంతుడైన షేక్ నాయబ్ రసూల్ కి రాష్ట్ర మైనార్టీ విభాగములు జాయింట్ సెక్రటరీగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు ఇవ్వడం జరిగింది. ఈ నియామకంతో నాయబ్ రసూల్ మొదటిగా కావలి నియోజకవర్గ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛమిచ్చి ఆయనకి కృతజ్ఞతలుతెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, వైయస్సార్సీపి పార్టీకి ఆది నుంచి కష్టపడిన వ్యక్తులకు పార్టీలో సముచిత స్థానం పార్టీ కల్పిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. రాబోవు ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీ విజయానికి కృషి చేయాలని తెలిపారు. అనంతరం నాయబ్ రసూల్ మాట్లాడుతూ, నా మీద నమ్మకం ఉంచి ఈ పదవి బాధ్యతలు అప్పజెప్పిన పార్టీకి విధేయత కలిగి, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా, యువతను బలోపేతం చేసేందుకు నా వంతుగా కృషి చేస్తానని తెలిపారు.

# కావ్య కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందాం: పి. ఏ. బి. సి డైరెక్టర్ దివాకర్.





**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో శనివారం ప్రముఖ పారిశ్రామికవేత్త టిడిపి కావలి నియోజకవర్గం ఇంచార్జ్ కావ్య కృష్ణారెడ్డి పిఎబిసి డైరెక్టర్ దివాకర్ నీ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం దివాకర్ మాట్లాడుతూ ,కావలి నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీకి ఒక మంచి వ్యక్తిని చంద్రబాబు నాయుడు ఇవ్వడం కావలి పట్టణ ప్రజలకి అదృష్టమని సరైన నిర్ణయము కూడా తీసుకున్నారని ఆయన తెలిపారు. అలాగే ఆర్కే డాబా యజమాని కావ్య కృష్ణారెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యల పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 15 సంవత్సరాలుగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా పని చేసిన వ్యక్తిని ఈ వయసులో జైలుకు పంపడం చాలా దారుణమని ఎంతో బాధపడ్డామని ఆయన తెలిపారు. ఏది ఏమైనాప్పటికీ కావలి పట్టణంలో కావ్య కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించే బాధ్యత మాది అని సభాముఖంగా తెలియజేయడంతో అందరూ హర్షద్వానాల మధ్య శుభాకాంక్షలు తెలిపారు. కావ్య కృష్ణారెడ్డి తో పాటు టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు,పమిడి రవికుమార్ చౌదరి, రాజ్ కుమార్ చౌదరి తదితరులు ఉన్నారు.